విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 15, ఆగష్టు 2024

కొడుకు చేసిన రుణపాశంతో..
ఊపిరి తీసుకున్న తల్లిదండ్రులు

విశాలాంధ్ర - వెలుగోడు : కన్న కొడుకు ఉద్ధరిస్తాడని అనుకున్నారు. కానీ కొడుకు చేసిన రుణ భారం భరించలేని దంపతులు ఊపిరి తీసుకున్న సంఘటన నంద్యాల జిల్లా వెలుగోడు మండలంలో జరిగింది. పోలీసుల సమాచారం మేరకు అబ్దుల్లాపురం గ్రామానికి చెందిన ఉదారు మహేశ్వర్ రెడ్డి (45), ఉదారు ప్రశాంతి (39) అను ఇద్దరు దంపతులు హరినాథ రెడ్డి పొలంలో మంగళవారం రాత్రి కిక్ పోస్ టాబ్లెట్లు, పోస్ కిల్ పురుగుల మందు గ్లాసులో పోసుకొని తాగి ఆత్మహత్య చేసుకున్నారు. వీరికి ఒక్కగానొక్క కొడుకు నిఖిల్ కుమార్ రెడ్డి (22) హైదరాబాద్‌లో చదువుకుంటున్నాడు. కొడుకు సుమారు 2 కోట్ల వరకు అప్పులు చేశాడు. ఇల్లు, పొలం అమ్మి కొంత అప్పు తీర్చాడు. మిగతా అప్పుదారుల వాళ్ళ ఒత్తిడి తట్టుకోలేక వెలుగోడులో ఉంటున్నారు. రాత్రి భోజనం చేసి నిద్ర పోతామని చెప్పి పొలానికి వెళ్లి కూల్ డ్రింక్‌లో పురుగుల మందు కలుపుకొని తాగి, ఉత్తరం వ్రాసి పెట్టి ఆత్మహత్య చేసుకున్నారు. పోలీసులు మృతదేహాలను పోస్ట్ మార్టం నిర్వహించి, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ భూపాలుడు తెలిపారు.

మరోసారి ఉద్రిక్తంగా మారిన అబ్దుల్లాపురం

- బాత్రూంను ధ్వంసం చేసిన టీడీపీ కార్యకర్తలు

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల: ఎన్నికల ఫలితాలు వెలువడి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి మండలంలో ఉద్రిక్తత పరిస్థితులు చల్లారడం లేదు. మండలంలో ఏదో ఒకచోట సమస్యలు ఏదోరూపంలో తలెత్తుతున్నాయి. మండలంలోని అబ్దులాపురం గ్రామంలో మరోసారి ఉద్రిక్తత పరిస్థితులు చోటు చేసుకున్నాయి. బుధవారం కొందరు టీడీపీ కార్యకర్తలు గ్రామంలోని వైసీపీ కార్యకర్త బి.బయపు రెడ్డికి చెందిన బాత్రూంలను ధ్వంసం చేశారు. 15 ఏళ్ల కిందట నిర్మించుకున్న బాత్రూంను పొలాలకు వెళ్లి రస్తాకు అడ్డం ఉన్నదని ధ్వంసం చేశారు. ధ్వంసం చేస్తున్న సమయంలో వైసీపీ కార్యకర్తలు ఎవరు లేకపోవడంతో ఘర్షణ చోటు చేసుకోలేదని, లేదంటే పరస్పరం దాడులు జరిగే అవకాశం ఉండేదని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. చట్టాన్ని చేతిలోకి తీసుకొని ధ్వంసం చేయడంపై విమర్శలు వెలువెత్తు తున్నాయి. ఒకవైపు ఏదైనా సమస్యలు ఉంటే పోలీసుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని ఉన్నతాధికారులు చెబుతున్న క్రింది స్థాయిలో మార్పు రాకపోవడం శోచనీయం. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత అబ్దుల్లాపురంతో పాటు మజారా గ్రామం కోరుమానిపల్లెలో చోటు చేసుకున్న సంఘటనలు రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారిన విషయం ప్రజలందరికీ తెలిసిందే.

ఘనంగా ఏఐఎస్ఎఫ్ 99వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - ప్యాపిలి : ఏఐఎస్ఎఫ్ 89వ వార్షికోత్సవం సందర్భంగా ప్యాపిలి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు జిల్లా అధ్యక్షులు సూర్య ప్రతాప్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు రనాథ్ యాదవ జండా ఆవిష్కరణ చేసి ఘనంగా 89వ వ్యవస్థాపక వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్రం మా జన్మహక్కు అని భారతజాతి ఎలుగెత్తి నినాదిస్తున్న తరుణంలో పొత్తిళ్ల లోనే పిడికిలి బిగించి 1936 ఆగస్టు 12న ఉత్తర్ ప్రదేశ్ రాజధాని లక్నో నగరంలో బెనారస్ విశ్వవిద్యాలయంలో ఉరికొయ్యలను ముద్దాడి దేశం కోసం ప్రాణత్యాగం చేసిన భగత్ సింగ్ స్ఫూర్తిగా ఆవిర్భవించిందన్నారు. ఈ దేశానికి నిజమైన వారసులు దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రాణాలు అర్పించారని వారు తెలిపారు. ప్రస్తుతం ఉన్న మోడీ ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానం తీసుకువచ్చి విద్యను ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ, కషాయీకరణ చేయడానికి కుట్ర చేస్తూ దేశానికి స్ఫూర్తిదాయకమైన పూలే, భగత్ సింగ్,అంబేద్కర్, పెరియర్, నారాయణ గురు వంటి వారి జీవిత చరిత్రలను తొలగించదన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి చంద్రశేఖర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ జెండాలతో బైక్ ర్యాలీ

విశాలాంధ్ర - వెలుగోడు: శ్రీశైలం నియోజక వర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు హర్ ఘర్ తిరంగ్ అభియాన్ కార్యక్రమం వెలు గోడు పట్టణంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వెలు గోడు టీడీపీ కార్యాలయం నుంచి పట్టణములో కూటమి కార్యకర్తలు, నాయకులు 78వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండాలతో బైక్ ర్యాలీ నిర్వహించారు. స్వాతంత్ర్యం కోసం పోరాడిన నాయకులను స్మరించుకున్నారు. టీడీపీ నాయకులు డాక్టర్ జాకీర్ హుస్సేన్, ఖలీలుల్లా, బీజేపీ నాయకులు పురుషోత్తమ ఆచారి, జనసేన నాయకులు శాలు బాష పాల్గొన్నారు.

రాంకో ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నాటిన మొక్కలు

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల: ప్రతి ఒక్కరూ చేయి చేయి కలిపి మొక్కలు నాటుతూ వాటిని సంరక్షిస్తేనే కాలుష్య రహిత సమాజం సాధ్యమని రాంకో అధికారులు పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని రాంకో సిమెంట్ పరిశ్రమ పరిసర ప్రాంతాలలో యూనిట్ హెడ్ రెడ్డి నాగరాజు, అడ్మిన్ ఇంచార్జి రామరాజు ఆధ్వర్యంలో అధికారులు, సిబ్బంది కలిసి 8 వేల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా రెడ్డి నాగరాజు మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడుకోవాలంటే పచ్చదనంతోనే సాధ్యమని తెలిపారు. మొక్కలను నాటడంతో పాటు వాటిని సంరక్షించి కాపాడినప్పుడే పర్యావరణం రక్షించబడుతుందన్నారు. గ్లోబల్ వార్మింగ్‌తో ఇప్పటికే భూగోళం ప్రకృతి వైపరీత్యాలతో సతమతమవుతుందన్నారు. వాయు, జల, భూమి కాలుష్యాల నివారణకు ఒకటే మార్గం, అది మొక్కల పెంపకమేనున్నారు. పర్యావరణంపై అవగాహన పెంచుకోవాలని, ప్రజలందరూ పచ్చదన పెంపునకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో జీఎం రవికుమార్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

రాజారెడ్డిని కలిసిన ఆలయ అర్చకులు

విశాలాంధ్ర - బనగానపల్లె : జిల్లాలోని ప్రముఖ శైవ క్షేత్రమైన మండలంలో యాగంటలో వెలిసిన శ్రీ ఉమామహేశ్వర స్వామి వారి ప్రధాన అర్చకులు, ఆలయ ఈవో చంద్ర శేఖర్ రెడ్డిలు కలిసి బుధవారం పట్టణంలోని బీసీ రాజా రెడ్డి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా ఆయన్ను కలిసి దృశ్వా లువతో సన్మానించి, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. ఆయురా రోగ్యంగా ఉండాలని ఆలయ అర్చకులు బీసీ రాజారెడ్డిని ఆశీర్వదిం చారు. బీసీ రాజారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సహకారంతో ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.

హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలను విజయవంతం చేయండి : జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర - నంద్యాల: ఆజాదీ కా అమృత్ మహోత్సవంలో భాగంగా జిల్లాలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం విజయవాడ సీఎస్ క్యాంపు కార్యాలయం నుండి హర్ ఘర్ తిరంగా కార్యక్రమంపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భాన్ని పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామ, మండల, నియోజకవర్గ, డివిజనల్ కేంద్రాలలో ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, ఉద్యోగులు, ప్రముఖ వ్యక్తులను సమన్వయం చేసుకొని ర్యాలీలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ర్యాలీ లో జాతీయ జెండాను మోస్తున్న ప్రజల ఫోటోలను అప్‌లోడ్ చేసేలా డిజిటల్ సహాయకులకు ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అన్ని పాఠ శాలలు, విద్యాసంస్థల్లో దేశభక్తి గీతాలతో కూడిన సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని డీఈవోను కలెక్టర్ ఆదేశించారు. స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబ సభ్యులను అభినందిస్తూ స్వాతంత్ర్య వేడుకలకు ఆహ్వానించాలని కలెక్టర్ సూచించారు.

ఉపాధి హామీ పథకంలో మొక్కల పంపిణీ

విశాలాంధ్ర - రుద్రవరం: మండల పరిధిలోని ఆయా గ్రామాలలో ఉద్యానవన పంటలు సాగు చేసేందుకు రైతులకు పండ్ల మొక్కలు పంపిణీ చేసినట్లు ఏపీవో ప్రతాప్, టెక్నికల్ అసిస్టెంట్ సుబ్బన్నలు తెలిపారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణంలో రైతులకు బుధవారం పండ్ల మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలోని ఆయా గ్రామాలలో పండ్ల మొక్కలు సాగు చేసేందుకు రైతులు ముందుకు రావడంతో ఉపాధి హామీ పథకం ద్వారా పండ్ల మొక్కలను మంజూరు చేయడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా 34 మంది రైతులకు 3252 మామిడి, నిమ్మ, కొబ్బెర, సపోటా మొక్కలను పంపిణీ చేశామన్నారు. ఈ మొక్కలను రాజమండ్రి ప్రాంతం నుండి తెప్పించడం జరిగింది అన్నారు. ఉద్యాన పంటలు సాగు చేసేందుకు రైతులు ఆసక్తి చూపుతున్నారని, ప్రభుత్వం లక్ష్యం మేరకు ఉపాధి హామీ పథకం ద్వారా ఉద్యాన పంటలు సాగు చేసే రైతులు ముందుకు వస్తే పండ్ల మొక్కలు మంజూరు చేస్తామని వారు తెలిపారు.

దృష్టిలోప నివారణకు ఆకుకూరలు వాడాలి

విశాలాంధ్ర - బనగానపల్లె: దృష్టిలోపాన్ని నివారించడానికి ఆకు కూరలు, డ్రైఫ్రూట్స్‌ను వాడాలని కంటి సహాయక వైద్యులు డాక్టర్ ఎంసీహెచ్ బిచ్చయ్య తెలిపారు. బుధ వారం పట్టణంలోని ఏపీ మోడల్ స్కూల్లో అంధత్వ నివారణ సంస్థ, వైద్య ఆరోగ్య శాఖలో ఆధ్వర్యంలో విద్యార్థులకు కంటి సహాయక వైద్యులు డాక్టర్ ఎంసీహెచ్ బిచ్చయ్య ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. 463 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించగా అందులో 20 మంది విద్యార్థులకు దృష్టిలోపం ఉన్నట్లు నిర్ధారణ అయినట్లు డాక్టర్ తెలిపారు. వీరికి త్వరలో జిల్లా అంధత్వ నివారణ సంస్థ ద్వారా కంటి అద్దాలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. దృష్టిలోప నివారణకు సెల్ ఫోన్, టీవీ, లాప్ టాప్‌ల వాడకాన్ని తగ్గించాలన్నారు. ఆకుకూరలు, ఉడకబెట్టిన గుడ్లు, దానిమ్మ, బొప్పాయి, పండ్లు డ్రైఫ్రూట్స్‌ను వాడాలని తెలిపారు. పాఠశాల ప్రిన్సిపాల్ రామలక్ష్మి, ఉపాధ్యాయులు శేఖర్, మధు సుధాకర్, నాగేశ్వరరెడ్డి, సాయి కీర్తన, అన్నపూర్ణ, మధుప్రియ, పరమేష్, ఖాద్రి, నరసింహ బాబు, సిరాజ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధిపై దృష్టి పెట్టండి : డీపీవో

విశాలాంధ్ర - నంద్యాల రూరల్: గ్రామాలను అభివృద్ధి పరిచేందుకు గ్రామ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు గ్రామాల అభివృద్ధి కొరకు దృష్టి పెట్టి ప్రధాన పాత్ర పోషించాలని నంద్యాల ఎంపీడీవో సుగుణశ్రీ, ఎంపీపీ శెట్టి ప్రభాకర్‌లు అన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు మండలంలోని ఆయా గ్రామా సర్పంచులు, కార్యదర్శులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుద్ధ్యం లోపించకుండా ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలన్నారు. రోడ్ల వెంట, షాపుల దగ్గర చెత్త చెదారం వేసినట్లైతే రూ.5 వేల జరిమానా వేస్తామని తెలిపారు. గ్రామాల్లో దోమల అభివృద్ధి చెందకుండా మురికి కాలువల వెంట, గుంతల దగ్గర బ్లీచింగ్ పౌడర్ తో పారిశుద్ధ్య కార్మికులతో శుభ్రం చేయించాలన్నారు. ప్రజలకు రోగాలు రాకుండా కొద్ది మేరకు అరికట్ట వచ్చునని వారు వెల్లడించారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా ఆయా గ్రామాల ప్రతి కుటుంబానికి చెత్త బుట్టలను ఇప్పటికే పంపిణీ చేశామన్నారు. 89వ స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించాలన్నారు. కాగా గ్రామాల్లో సచివాలయ కార్యాల దగ్గర జాతీయ జెండాను ఎగరవేయాలన్నారు. ముఖ్యంగా స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన త్యాగదనుల గురించి ప్రజలకు వివరించాలని వారు తెలిపారు. అవగాహన సదస్సు కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయం ఏవో షాన్, పంచాయతీ కార్యదర్శులు మల్లి నరేంద్ర, అంకన్న, అయ్యలూరు గ్రామ సర్పంచ్ ఓబులేసు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కోఆర్డినేటర్‌గా యోగా మాస్టర్

విశాలాంధ్ర - నంద్యాల : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అవయవ దానం చేసిన వారి అంత్యక్రియలకు కలెక్టర్ స్థాయి అధికారి హాజరు కావాలి, వారి అంత్యక్రియలకు తక్షణమే రూ.10 వేలు ఇవ్వాలంటూ అవయవదానంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న విషయం అందరికీ తెలిసిందే. అందులో భాగంగా నంద్యాల ప్రాంతంలో మారుమూల ప్రాంతాల ప్రజలలో కూడా అవయవదానంపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ఇండియన్ రెడ్ క్రాస్ ప్రెసిడెంట్ జిల్లా కలెక్టర్ రాజకుమారి ఆదేశాల మేరకు ప్రముఖ యోగ మాస్టర్, ఆయుష్ యోగ కేంద్రం నిర్వాహకులు కండే ఆనంద్ గురూజీని ఆర్గాన్ డొనేషన్ మోటివేషన్ జిల్లా కోఆర్డినేటంగా నియామకం చేసినట్లు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల తెలిపారు.

//సంక్షిప్త సమాచారం//

వ్యాపారానికి అనువైంది బనగానపల్లె పట్టణం

విశాలాంధ - బనగానపల్లె : బనగానపల్లె పట్టణం వ్యాపార రంగానికి ఎంతో అనువైన ప్రాంతమని వ్యాపారులు వివిధ రంగాలలో అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి చెందాలని ఉమ్మడి జిల్లాల టెలికాం మాజీ అడ్వైజర్ మెంబర్, పట్టణ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి ఆకాంక్షించారు. బుధవారం పట్టణంలోని బీసీ రాజారెడ్డి కార్యాలయం నందు రూ.2 లక్షల విలువచేసే నూతన టెక్నాలజీ కలిగిన డ్రోన్ కెమెరాను పట్టణంలోని స్టేట్ బ్యాంక్ రోడ్డు నందు క్లాసిక్ ఫోటో స్టూడియో యజమాని నసీమ్ ఏర్పాటు చేసిన డ్రోన్ కెమెరాను బీసీ రాజారెడ్డి ఆవిష్కరించారు. బీసీ రాజారెడ్డి మాట్లాడుతూ ఆధునిక ప్రపంచంలో అధునాతన టెక్నాలజీ ఉపయోగించి వ్యాపార రంగాలలో అన్ని వర్గాల వారు మరింత అభివృద్ధి చెందాలని, బనగానపల్లె నియోజకవర్గం వ్యాపార రంగానికి జిల్లాలో కేంద్ర బిందువు కావాలని, ఆ విధంగా అన్ని వర్గాల అడుగులు వేయాలన్నారు.

మానవత్వం చాటుకున్న ఎంపీ బైరెడ్డి శబరి

విశాలాంధ్ర -గడివేముల : మండల పరిధిలోని కరిమద్దేల గ్రామానికి చెందిన సి.గాయత్రి తండ్రి వెంకట సుబ్బారెడ్డి అను బాధితురాలికి ఎముకల్లో గుజ్జు తగ్గి అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కలిసి, బాధితురాలు గాయత్రి తండ్రి సంప్రదించి వైద్య సహాయం చేయాలని కోరారు. స్పందించిన నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రధానమంత్రి సహాయ నిధి క్రింది రూ.3 లక్షలు మంజూరు చేయించి ఎంపీ శబరి మానవత్వం చాటుకున్నారు. తన కూతురు గాయత్రి తమిళనాడు రాష్ట్రం వేలూరు క్రిస్టియన్ మెడికల్ కళాశాల, హస్పిటల్‌లో చికిత్స పొందుతూ డబ్బుల్లేక ఆపరేషన్ ఆగిపోయిందని, తన కూతురు వైద్యం కోసం సహాయం చేయాలని ఎంపీ బైరెడ్డి శబరిని కోరగా ఆమె వెంటనే స్పందించి రూ.3 లక్షలు మంజూరు చేయించడం జరిగిందని, ఆపదలో ఉన్న తనకు అండగా నిలిచిన ఎంపీ శబరికి ఆయన ప్రత్యేక ధన్యవాదములు చెప్పారు.

అభివృద్ధి కమిటీ చైర్ పర్సన్‌గా ఎంపీ బైరెడ్డి శబరి

విశాలాంధ్ర - నంద్యాల : భారత ప్రభుత్వం గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరిని నంద్యాల జిల్లా స్థాయి అభివృద్ధి, సహకార పర్యవేక్షణ కమిటీ చైర్ పర్సన్‌గా నియమించింది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వ గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆర్థిక సలహాదారు కళ్యాణి మిశ్రా ఆదేశాలు జారీ చేశారు. 18వ లోక్ సభ పర్యవేక్షణలో జిల్లా స్థాయిలో కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జరిగే అభివృద్ధి పనులను పర్యవేక్షణ చేసేందుకు, సహకారం అందించేందుకు కమిటీ నియమించింది. తనను దిశ కమిటీ జిల్లా పర్యవేక్షణ, సలహా కమిటీకి చైర్ పర్సన్‌గా కేంద్ర ప్రభుత్వం నియమించడం పట్ల నంద్యాల ఎంపీ శబరి హర్షం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్, జిల్లా స్థాయి అధికారుల సహకారంతో నంద్యాల జిల్లాలో కేంద్ర ప్రభుత్వ గ్రామీణ అభివృద్ధి మంత్రిత్వ శాఖ నిధులు సక్రమంగా అమలు అయ్యేలా చర్యలు తీసుకుంటూ, కేంద్రం నుంచి ఎక్కువ నిధులు గ్రామాల అభివృద్ధి తీసుకోచ్చేలా కృషి చేస్తానన్నారు.

బస్సు ఢీకొని.. మోటార్ సైకిలిస్టుకు తీవ్ర గాయాలు

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల: మండలంలోని చింతలాయపల్లి గ్రామ సమీపంలో కోవెలకుంట్ల ఆర్టీసీ డిపోకు చెందిన బస్సు ప్రమాదవశాత్తు బుధవారం మోటార్ సైకిల్‌ను ఢీకొనడంతో మోటార్ సైకిల్ లిస్టు తీవ్రంగా గాయపడ్డాడు. కోరుమానుపల్లి గ్రామానికి చెందిన ప్రదీప్ కుమార్ రెడ్డి మోటార్ సైకిల్‌పై స్వగ్రామానికి వస్తుండగా కోవెలకుంట్ల ఆర్టీసీ బస్సు తాడిపత్రి నుండి కోవెలకుంటకు వెళుతుండగా మార్గ మధ్యలో ప్రమాదం చోటుచేసుకుంది. ప్రదీప్ కుమార్ మోటార్ సైకిల్ పై మట్టి రోడ్డు నుండి ప్రధాన రోడ్డుపైకి వస్తుండగా ఆర్టీసీ బస్సు ఢీకొన్నది. ప్రదీప్ కుమార్‌కు కుడికాలు రెండు చోట్ల ఫ్యాక్చర్ కావడంతో పాటు తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. చికిత్స నిమిత్తం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి కుటుంబ సభ్యులు తరలించారు.

గ్రామ పంచాయతీల అభివృద్ధికి కృషి చేయాలి

విశాలాంధ్ర - రుద్రవరం: మండలంలోని గ్రామ పంచాయతీల అభివృద్ధికి ఆయా గ్రామ సర్పంచులు కృషి చేయాలని ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి అన్నారు. స్థానిక మండల పరిషత్ సమావేశ భవనంలో పంచాయతీల అభివృద్ధిపై సర్పంచులకు కార్యదర్శులకు బుధవారం మూడవరోజు చివరి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి, ఈవోపీఆర్డీ శ్రీనివాసు శర్మ, ట్రైనర్లు పంచాయతీ కార్యదర్శులు పాములేటి షాహినూర్ ఓబులేష్ గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళికలపై సర్పంచులకు పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ శిక్షణ ఇచ్చారు. ఇందులో భాగంగా వీధిలైట్ల నిర్వహణ, పారిశుధ్యం, తాగునీటి నిర్వహణ అభివృద్ధి కొరకు సమకూర్చుకోవాల్సిన వనరులు తదితర అంశాలపై సలహాలు సూచనలు ఇచ్చారు. అనంతరం సర్పంచులకు శిక్షణ ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

రూ.10 వేల ఆర్థిక సాయం

విశాలాంధ్ర - కోయిలకుంట్ల : మండల పరిధిలోని సౌదరదిన్నె గ్రామానికి చెందిన చిన్న మాసూమ్‌కు రోడ్డు ప్రమాదానికి గురై కాలు విరిగింది. కాలుకు ఆపరేషన్ కొరకు టీడీపీ యువ నాయకుడు అలీ హుస్సేన్ రూ.10 వేల చెక్కును వసుధ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం అందజేశారు. అలీ హుస్సేన్ మాట్లాడుతూ పేదవారికి సహాయం చేయడంలో ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఆయన అన్నారు. వసుదా ఫౌండేషన్ భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలను నిర్వహించి ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కైప వెంకట రమణారెడ్డి, టీడీపీ కార్యకర్త మహబూబ్ బాష పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో...

పోలీస్ కవాతు రిహార్సల్స్ పరిశీలన

విశాలాంధ్ర - నంద్యాల : పట్టణంలోని గవర్నమెంట్ కళాశాల మైదానంలో గురువారం స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన పోలీస్ కవాతు రిహార్సల్స్‌ను జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా గవర్నమెంట్ కళాశాల మైదానానికి రాగానే ముందుగా జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం పోలీస్ పెరేడ్ రిహార్సల్స్‌లో భాగంగా జిల్లా ఎస్పీ పెరేడ్ కమాండర్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ మంజునాథ్ నుండి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం కవాతు పరిశీలన వాహనంలో జిల్లా ఎస్పీ వెళ్ళి ఆర్మ్డ్ రిజర్వ్ బలగాలు, సివిల్ పోలీసులు, హోంగార్డ్స్‌తో పాటు ఎన్‌సీసీ, స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులను పరిశీలించి పోలీస్ కవాతు రిహార్సల్స్‌ను పరిశీలిస్తూ వివిధ విభాగాల నుండి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు విచ్చేయనున్న ప్రముఖులు, స్వాతంత్ర్య సమర యోధుల కుటుంబాలు, ఉన్నతాధికారులు, ప్రజల గ్యాలరీల ఏర్పాట్లు, కల్పించాల్సిన భద్రత మొదలగు సౌకర్యాల గురించి పోలీస్ అధికారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఇతర శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని ఏర్పాట్లు ఘనంగా చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు ఇన్స్పెక్టర్లు నరసింహులు, మంజునాథ్, శ్రీనివాసులు, నాగభూషణం పాల్గొన్నారు.

ముగిసిన శిక్షణా తరగతులు

విశాలాంధ్ర - చాగలమర్రి : మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో ఎంపీడీవో మహమ్మద్ దౌలా అధ్యక్షతన మూడు రోజుల పాటు సర్పంచ్‌లకు, కార్యదర్శులకు నిర్వహించిన శిక్షణా తరగతులు బుధవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా డీపీఆర్సీ జిల్లా రిసోర్స్ పర్సన్ దస్తగిరి బాష, శిక్షకులు రాజశేఖర్, ఆదినారాయణ, స్వర్ణ కుమార్, ఆదినారాయణలు పారిశుధ్య, ప్రకృతి సంపద కేంద్రాల నిర్వహణ, వీధి దీపాల నిర్వహణ, చెత్త నుంచి సంపద తయారీ, వర్మీకంపోస్టు తయారీ, ఆర్థిక వనరులు సమకూర్చే విధానాలుపై శిక్షణ ఇచ్చారు. ఈవోఆర్డీ తాహీర్ హుసేన్, ఏవో రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ జెండా, సందేశ పత్రాన్ని మంత్రికి
అందజేసిన తపాలాశాఖ ప్రతినిధులు

విశాలాంధ్ర - నంద్యాల : హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన తపాలా శాఖ ప్రతి నియోజకవర్గ ప్రతినిధికి, సాంస్కృతిక శాఖ, కేంద్ర ప్రభుత్వం వారు పంపించిన సందేశ పత్రం, జాతీయ జెండా అంద జేయ సంకల్పించినారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని నంద్యాల నియోజకవర్గ ప్రతినిధి అయిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండీ ఫరూక్‌కు వారి కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలిసి నంద్యాల తపాలా అసిస్టెంట్ సుపరింట్టెంటెంట్ సత్య నారాయణ రావు సందేశ పత్రం, జాతీయ జెండాను మంత్రి ఫరూక్‌కు అందజేశారు. అనంతరం తపాల శాఖ ప్రజలకు అందిస్తున్న పలు రకాల సేవలను మంత్రి ఫరూక్ అభినందించారు. వెంకటేశ్వర రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శేషరెడ్డి పాల్గొన్నారు.

E-Procurement Tender Notice

**Dhone Municipality, R.S Road, Dhone,
Telephone No. 08516-223281,
e-mail id: mc.dhone@cdma.gov.in**

E-Tender:
Tender Notification No:- 07,08,09,10,11,12 and 13/2024/General Funds/E1. Box Tender 01,02,03,04/2024/General Funds/E1, Dt.14/08/2024 of Dhone Municipality.

Name of the Grant	General Funds 2024-25.
No. of works	07 No's 1st Call
Expression of interest from experienced agencies in this category of works (Sealed quotations)	To prepare DPR and detailed estimate for proposed hawker zones under flyover
Last date and time of receipt of Tenders and sealed quotations	31.08.2024 Time: 05:00 P.M

E-Tender Website: https://tender.apeprocurement.gov.in
E-Mail ID for Clarifications/Communication: mc.dhone@cdma.gov.in
Note: Any addendum / Corrigendum / bid clarifications / time extension shall be issued on the website only. No separate press notification shall be issued.
Contact: No's: 9949588370 & 9949588372.

Sd/-(Dr.S.Jayaram)
Commissioner,
Dhone Municipality.

Further details can be seen e-procurement market place at www.tender.upeprocurement.gov.in.

Commissioner,
Dhone Municipality.

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 15, ఆగస్టు 2024

పార్వతి కుటుంబానికి న్యాయం చేయాలి

17న మంత్రాలయం నియోజకవర్గంలో విద్యాసంస్థల బంద్

విశాలాంధ్ర-కర్నూలుసిటీ: మంత్రాలయం మండలం,రచ్చుమర్రి ఆదర్శ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న పార్వతి వసతి గృహంలో అనుమానస్పదంగా మృతి చెందిన ఘటనలో ఇప్పటివరకు మృతురాలి కుటుంబానికి న్యాయం జరగలేదని, విద్యా శాఖ మంత్రి లోకేష్ స్పందించి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి.సోమన్న డిమాండ్ చేశారు. బుధవారం కర్నూలు సీ.ఆర్.భవన్ లో ఆయన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ మోడల్ స్కూల్లో అమ్మాయిల వసతి గృహంలో పార్వతీ మృతి చెందిన ముందు రోజు వరకు పని చేసినటువంటి సీ.సీ. కెమెరాలు ఆ తర్వాత పనిచేయకపోవడం చాలా అనుమానాలకు తావిస్తోందని చెప్పారు. ఘటన జరిగి పది రోజులు గడిచిన ఇప్పటివరకు పోస్టుమార్టం రిపోర్ట్ రాకపోవడం చాలా దారుణం అన్నారు.జాయింట్ కలెక్టర్ ఎంక్వయిరీ చేసిన ఇప్పటివరకు నిజాలు బయట పెట్టకపోవడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. తక్షణమే విచారణను వేగవంతంగా జరిపించాలన్నారు. పోస్టమార్టం రిపోర్ట్ని బహిర్గతం చేసి కారకులైన వారిని అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బాలిక కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వమే ఎక్స్గ్రేషియా ప్రకటించాలన్నారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన రుచ్చుమర్రి మోడల్ పాఠశాల ప్రిన్సిపాల్తో పాటు వార్డెన్ ను విధుల నుంచి తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ ఈనెల 17న ఏఐఎస్ఎఫ్ మంత్రాలయం తాలూకా సమితి ఆధ్వర్యంలో మంత్రాలయం విద్యాసంస్థల బంద్కి పిలుపునివ్వడం జరిగిందని,ఈ బంద్కు కర్నూలు జిల్లా సమితి సంపూర్ణ మద్దతును ప్రకటించామని తెలిపారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు స్పందించి మృతికి కారణాలను బహిర్గతం చేసి మృతి చెందినటువంటి పార్వతి కుటుంబానికి న్యాయం చేయాలని లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా బంద్ కు సైతం పిలుపునిస్తామని ఆయన హెచ్చరించారు. సమావేశంలో నగర కోశాధికారి ఏ. అశోక్, నగర నాయకులు మధు బ్రహ్మారెడ్డి, సుశాంత్, వీరేష్, కిషోర్ లు పాల్గొన్నారు.

హంద్రీనీవా ద్వారా చెరువులకు నీళ్లు నింపాలి: బి.గిడ్డయ్య

విశాలాంధ్ర-పత్తికొండ: హంద్రీనీవా ప్రధాన కాల్వ ద్వారా జిల్లాలోని 106 చెరువులకు నీళ్ల నింపాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బి. గిడ్డయ్య డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక చదువుల రామయ్య భవనంలో సీపీఐ శాఖ కార్యదర్శులు, ప్రజాసంఘాల నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయనమాట్లాడుతూ గ్రామస్థాయిలో పార్టీశాఖలను బలోపేతం చేసుకోవాల్సిన ఆవశ్యకత ఏర్పడిందని, ప్రభుత్వ వైఫల్యాలపై ఉద్యమాలు చేపట్టేందుకు పార్టీ శ్రేణులు సిద్ధపడాలన్నారు. కేంద్రంలో బిజెపి నైతికంగా ఓడిపోయిందని, ఇండియా కూటమికి మెరుగైన స్థానాలు వచ్చాయన్నారు. మోడీ మిత్రపక్షాలతో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో జగన్మోహన్రెడ్డి ఐదేళ్ల పాలనా కాలంలో వ్యవస్థలు నిర్వీర్యం చేసి, అరాచక పాలన చేయడంతోనే గత ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పి ఇంటికి సాగనంపారన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చి పెండింగ్లోని ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. హంద్రీనీవా ద్వారా చెరువులకు నీళ్లు నింపి, పిల్ల కాలువ స్థిరీకరణ పనులు పూర్తిచేసి ఈఖరీఫ్ సీజన్ కైనా పంట పొలాలకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. సీపీఐ పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, మండల కార్యదర్శి రాజాసాహెబ్, జిల్లా సమితి సభ్యులు గురుదాసు,కారన్న, తిమ్మయ్య, పెద్దఈరన్న, శాఖ కార్యదర్శులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

శ్రీనివాసులు హత్యను ఖండించండి సీపీఐ

విశాలాంధ్ర-పత్తికొండ: హెూసూరు గ్రామ తెలుగు దేశం నాయకులు వాకిట శ్రీనివాసులు ను దారుణంగా హత్య చేయడాన్ని సీపీఐ తీవ్రంగా ఖండిస్తుందని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య, మాజీ జిల్లా కార్యదర్శి పి.భీమలింగప్ప, జిల్లాకార్యవర్గ సభ్యులు ఎం.నబి రసూల్, మండల కార్యదర్శి డి.రాజాసాహెబ్లు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో హింసకు తావు లేదని, పత్తికొండ ప్రాంతంలో ఫ్యాక్షన్ ముఠా రాజకీయాలను ప్రజలు మరిచిపోయి ప్రశాంతంగా జీవిస్తున్నారని, ఇలాంటి సమయంలో శ్రీనివాసులు హత్య సంచలనంగా మారిందని, ఈ హత్య వెనుక ఎంతటి వారున్నా, పూర్తిస్థాయిలో నిజాలు బయటికి రావాల్సిన అవసరం ఉందని,హత్యకు పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలని జిల్లా పోలీసు ఉన్నతాధికారులను కోరారు.

భారీ వర్షానికి కొట్టుకుపోయిన రోడ్డు

విశాలాంధ్ర-చిప్పగిరి: మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి నూతనం గా నిర్మిస్తున్న రహదారి కల్వర్టు కొట్టుకుపోయిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. చిప్పగిరి,హాలహర్వి మండల ప్రజల సౌకర్యార్థం మండల కేంద్రమైన చిప్పగిరి నుండి మండల పరిధిలోని దౌల్తాపురం, నంచర్ల గ్రామాల మీదుగా పత్తికొండ నియోజకవర్గం లోని మండల కేంద్రమైన మద్దికేర వరకు దాదాపు 13 కిలోమీటర్ల మేర తారు రోడ్డు నిర్మించేందుకు పనులు ప్రారంభించడం జరిగింది. ఇప్పటికే చిప్పగిరి నుండి దౌల్తాపురం వరకు రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడం జరిగింది. అయితే చిప్పగిరి దౌల్తాపురం మధ్యలో గత రాత్రి కురిసిన భారీ వర్షానికి రైతులు అమర్చుకున్న డీజిల్ మోటార్లతో పాటు రోడ్డు కల్వర్టు పూర్తిగా ధ్వంసమైంది. ప్రారంభంలోనే ఇలా అయితే ముందు రోడ్డు పరిస్థితి పలువురు పలు రకాలుగా అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. నాణ్యత లోపించే ఇలా అవ్విందా లేక వర్షానికే కొట్టుకుపోయిందా అని పలువురు పలురకాలుగా అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

ఆటోబోల్తా-ఒకరు మృతి

విశాలాంధ్ర-తుగ్గలి: రాతన ఆశ్రమ పాఠశాల సమీపంలో బుధవారం పత్తికొండ నుండి గుత్తి వైపు వెళ్తున్న ఆటోకు కుక్క అడ్డు రావడంతో ఆటో అదుపు తప్పి బోల్తాపడి హెూసూరుకి చెందిన వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది.ఆటోలో ప్రయాణిస్తున్న మరో ముగ్గురికి తీవ్రగాయాలు కావడంతో గాయాలైన వారిని చికిత్స నిమిత్తం పత్తికొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకొన్న తుగ్గలి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ఆస్తి కొరకు తల్లిదండ్రులతో పాటు చెల్లెలిపై దాడి
తండ్రి..చెల్లెలికి తీవ్ర రక్తగాయాలు

విశాలాంధ్ర-సి.బెళగల్: ఆస్తి విషయంలో తల్లిదండ్రులు మరియు చెల్లెలుపై దాడి చేసిన సంఘటన కొత్తకోటలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే కొత్తకోటకు చెందిన హెూంగార్డుగా పనిచేస్తున్న విజయ్ ఆస్తి కొరకు తండ్రి, చెల్లెలుపై మంగళవారం రాత్రి దాడి చేశారు. కొత్తకోటకు చెందిన కరణం మల్లికార్జున సుజాత దంపతులకు కొడుకు కూతురు ఉన్నారు. అయితే కొడుకు హెూంగార్డుగా పని చేస్తున్నాడు. కూతురు ఇంద్రాణి ఇంటర్ మీడియట్ పాస్ అయింది. మంగళవారం రాత్రి విజయ్ తన భార్య హేమలత విజయ్ వాళ్ళ పెదనాన్న నాగార్జున భార్యప్రభావతి వీరు నలుగురు కలిసి మల్లికార్జున, చెల్లెలు ఇంద్రాణి, తల్లి ఇంటిలో ఉన్న సమయంలో పై నలుగురు కలిసి వారిపై దాడి చేసి తీవ్రంగా కొట్టడంతో తండ్రి,చెల్లెలు ఇంద్రాణికి తలలపై తీవ్ర రక్త గాయాలు కావడంతో కర్నూలు ఆస్పత్రికి తరలించారు. అయితే బుధవారం ఉదయం తల్లిదండ్రులతో చెల్లెలు సి.బెళగల్ పోలీస్ స్టేషన్లోపై నలుగురుపై ఫిర్యాదు చేశారు. ఎస్సై ఎం తిమ్మారెడ్డి నలుగురుపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ఇదివరకు ఇదే ఆస్తి విషయంపై తండ్రి మల్లికార్జున మరియు తల్లి సుజాతపై కొడుకు విజయ్ గతంలో 2023 ఆగస్టు నెలలో కూడా తల్లిదండ్రులపై దాడి చేయడంతో విజయ్పై బెలగల్ పోలీస్ స్టేషన్లో కేసు కూడా నమోదు అయిందని ఎస్సై వివరించారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలను కాపాడుకుంటాం-ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి షాబీర్భాష

విశాలాంధ్ర-ఆదోని : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలను కాపాడుకుంటామని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి సాబీర్ భాష అన్నారు. ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మిగనూర్ సర్కిల్లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల కౌన్సిలింగ్ ద్వారా సీట్లు అలాట్మెంట్ కొరకు వెబ్సైట్లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల పేరు లేకపోవడంతో బుధవారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.షాబీర్భాష, జిల్లాఉపాధ్యక్షులు దస్తగిరిలు మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొదటి కౌన్సిలింగ్లో కేటాయించిన సీట్లను కౌన్సెలింగ్ ద్వారా భర్తీచేయకుండా ప్రిన్సిపాల్ నిర్లక్ష్య కారణంగా కళాశాల పేరుఅంతర్జాలంలో చూపించడంలేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈవిషయంపై వర్సిటీ అధికారులను కలిసిన కళాశాల బిల్డింగ్ సిట్టింగ్ లో ఉందని, అందుకోసమే కళాశాల పేరు ఆన్లైన్లో అప్లోడింగ్ చేయలేదని తెలపడంతో స్థానిక అధికారులు, ఎమ్మెల్యేకు పలుసార్లు విన్నవించిన కూడా ఎలాంటి స్పందన లేదని, మంగళవారం ఎమ్మెల్యే కళాశాల భవన యజమానితో మాట్లాడి రెండేళ్ల పాటు అక్కడే కళాశాలను కొనసాగిస్తామని చెప్పడం జరిగిందని తెలిపారు. ఇప్పటికైనా కళాశాల ప్రిన్సిపాల్ చొరవ తీసుకొని రెండో కౌన్సిలింగ్లో అయినా ప్రతి విద్యార్థికి సీటు వచ్చేలా తగు చర్యలు తీసుకోవాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘంగా డిమాండ్ చేశారు. పేద,బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల కోసం ఎన్నో పోరాటాలు చేసి సాధించిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కాపాడుకునేందుకు అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఎల్లవేళలా ముందుంటుందని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో నాయకులు, శ్రీకాంత్, వీరేష్, తిరుమల, సోమశేఖర్, గిరి, వీరేంద్ర, పవన్, ఉసెన్, తదితరులు పాల్గొన్నారు.

భారీ జాతీయ జెండా ప్రదర్శన

విశాలాంధ్ర-ఆస్పరి : మండల కేంద్రంలోని నారాయణ ప్రైమ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులతో కరస్పాండెంట్ నరేష్ ఆచారి ఆధ్వర్యంలో 150 మీటర్ల జాతీయ జెండాతో పాఠశాల నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు బుధవారం ర్యాలీ ప్రదర్శన నిర్వహించారు. అంబేద్కర్ గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు జాతీయ జెండాలతో గ్రామ ప్రధాన వీధుల గుండా ర్యాలీ ప్రదర్శన నిర్వహించారు. ఈసందర్భంగా కరస్పాండెంట్ నరేష్ ఆచారి మాట్లాడుతూ అందరిలో దేశభక్తిని పెంపొందించేందుకు 78వ స్వాతంత్ర దినోత్సవ ఆజాద్ క అమృత్ మహెూ త్సవ ప్రదర్శనను నిర్వహించామన్నారు. ఆజాదీ కా అమృత్ మహెూత్సవ్ ఆధ్వర్యంలో తిరంగను ఇంటికి తీసుకురావడానికి 150 మీటర్ల జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహించామని తెలిపారు.ఈకార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ దీప్తి, సతీష్ కుమార్, ఉపాధ్యాయులు రమాదేవి, లావణ్య, చంద్రకళ, నిర్మల, అంజనమ్మ, సౌమ్య, సమీరా, సంధ్య, శ్రీదేవి, పద్మావతి, ఈశ్వర్, నారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు.

హర్ ఘర్ తిరంగాలో ప్రజాప్రతినిధులు పాల్గొనాలి

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్ కుమార్ ప్రసాద్

విశాలాంధ్ర బ్యూరో-కర్నూలు: హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా జిల్లాలో, డివిజన్, మండల, గ్రామ స్థాయిలో నిర్వహించనున్న కార్యక్రమాల్లో ప్రజా ప్రతినిధులు పాల్గొనేలా చూడాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్ కుమార్ ప్రసాద్ అన్ని జిల్లాల కలెక్టర్లకు తెలిపారు. బుధవారం విజయవాడ సిఎస్ కార్యాలయం నుండి హర్ ఘర్ తిరంగా కార్యక్రమం మీద అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్ కుమార్ ప్రసాద్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా నిర్వహించే కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవడంతో పాటు పండుగ వాతావరణంలో నిర్వహించాలన్నారు. సదరు కార్యక్రమాల్లో ప్రజా ప్రతినిధులు పాల్గొనేలా చూడాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అన్ని జిల్లాల కలెక్టర్లకు సూచించారు. కార్యక్రమాల ఫోటోలను ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయడంతో పాటు, సోషల్ మీడియా లో కూడా పోస్ట్ చేయాలన్నారు. అదే విధంగా సంబంధిత కార్యక్రమాల ఫోటోలను నివేదిక రూపంలో తయారు చేసి సెక్రటేరియట్, టూరిజం శాఖ వారికి పంపించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రిజర్వాయర్ లలో ఫిషర్ మెన్ తో జెండాలు పట్టుకొని ఉన్న ఫోటోలను కూడా ఆన్లైన్ లో అప్లోడ్ చేయాలన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ చల్లా కళ్యాణి, తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగం కల్పించిన హక్కులు కాపాడుకోవాలి

విశాలాంధ్ర-పత్తికొండ: భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు కాపాడు కోవడానికి ప్రతి ఒక్కరు చట్టాలపై కనీస అవగాహన కలిగి ఉండాలని బార్ అసోసియేషన్ అధ్యక్షులు రంగస్వామి, లోక్ అదాలత్ ప్యానల్ న్యాయ వాదులు టి.నాగేష్, ఎం.అశోక్ కుమార్ పేర్కొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక కస్తూర్బా విద్యాలయంలో న్యాయ విజ్ఞాన సదస్సును ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగ పరిధికి లోబడి ప్రతి ఒక్కరూ జీవించాలన్నారు. రాజ్యాంగం చేసిన చట్టాలను అనుసరించి కోర్టులు పని చేస్తాయన్నారు. ఏదైనా సమస్యలు వచ్చినపుడు కోర్టులను ఆశ్రయిస్తే వారికి న్యాయం జరుగుతుందన్నారు.

ఈకార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారిణి షబానా, బార్ అసోసియేషన్ కోశాధికారి రాజశేఖర్ నాయుడు, సహాయ కార్యదర్శి వాసుదేవ నాయుడు, లోక్ అదాలత్ క్లర్క్ రాఘవేంద్ర, ఉపాధ్యాయ సిబ్బంది ప్రసన్నలక్ష్మి, మేరీగ్రేసమ్మ, స్వరూపారాణి, అంబిక, విద్యార్థినిలు పాల్గొన్నారు.

రైతులు పండ్ల తోటలు సాగు చేయాలి ఎంపీడీవో

విశాలాంధ్ర-కౌతాళం రూరల్ : రైతులు పండ్లతోటలు సాగు చేసి అధిక ఆదాయం పొందాలని ఎంపీడీవో సుబ్బరాజు సూచించారు. బుధవారం మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన సుమారు 250 ఎకరాల భూయజమానులకు జామ, నిమ్మ, సపోటా,మామిడి,టెంకాయ, డ్రాగన్ తదితర పండ్ల మొక్కలను పంపిణీ చేశారు. రైతులు తమ పొలాల్లో అంతర పంటగా మొక్కలను పెంచి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. అందుకోసం రాష్ట్ర ప్రభుత్వం పండ్ల మొక్కల సాగుపై ప్రత్యేక దృష్టి సారించి రైతులకు ఉచితంగా మొక్కలను పంపిణీ చేసి ఉత్సాహపరుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ జుబేర్ అహ్మద్, ఇంజనీరింగ్ ఆఫీసర్ షఫీ, టెక్నికల్ అసిస్టెంట్ సుధాకర్, గోవర్ధనరెడ్డి నిర్మల, చిన్ననాగన్న, తిరుమలలేష్ తదితరులు పాల్గొన్నారు.

17న వీరన్నగట్టు చెరువులో చేపల వేలం

విశాలాంధ్ర-వెల్దుర్తి: మండల కేంద్రంలోని వీరన్న గట్టు చెరువులో చేపలు పెంచుకుని వాటిని పట్టుకొని అమ్ముకునేందుకు 2024-25 సంవత్సరానికి 2024 జులై 1నుంచి 2025 జూన్ 30 వరకు లీజుకు మండల బీటులోని చెరువుకు ఈనెల 17న కర్నూలు రేంజ్ అటవీశాఖ అధికారి కార్యాలయంలో ఉదయం 11 గంటలకు బహిరంగంగా వేలం వేస్తారని, వేలంలో పాల్గొనదలచిన పాటదారులు వేలానికి ముందు రూ.1000 చెల్లించాలని, కర్నూలు రేంజ్ ఆఫీసర్ జి.విజయకుమార్ తెలిపారు.

అభివృద్ధి పనులకు భూమి పూజ

విశాలాంధ్ర-కర్నూలు సిటీ: నగర అభివృద్ధిని నిరంతర ప్రక్రియగా కొనసాగిస్తామని మేయర్ బివై రామయ్య, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితలు చెప్పారు. 29 వ వార్డు పరిధిలోని ఇండస్ స్కూల్ సమీపంలో రూ.30 లక్షలతో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి వారు ఇరువురు భూమి పూజ చేశారు.అనంతరం ఉవరితల వంతెన కింద మొక్కలు నాటారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రేణుక, కార్పొరేటర్ సుదర్శన్ రెడ్డి, ఎంఈ షాకీర్, డిఈ నరేష్, ఏఈ భాను, తదితరులు పాల్గొన్నారు.

నారాయణలో ఫ్యాషన్ డ్రెస్ పోటీలు

విశాలాంధ్ర-కర్నూలుసిటీ: స్థానిక మాధవనగర్ నారాయణ పాఠశాలలో స్కూల్ ఎజిఎం రమేష్ కుమార్ ఆదేశాల మేరకు బుధవారం ఈ కిడ్స్ విభాగం విద్యార్థులకు ఫ్యాషన్ డ్రెస్పోటీలు నిర్వహించారు. పోటీలకు పాఠశాల ప్రిన్సిపాల్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. చిన్నతనంలోనే స్థానిక ప్రాంతాలపై అవగాహన కల్పించి సంసృతి సంప్రదాయాలపై తల్లిదండ్రులు తరుచుగా గుర్తు చేయాలన్నారు. సాంస్కృతిక వైవిధ్య వేడుకలు డైనమిక్ ఫ్యాషన్ తరహాలో విభిన్న సంస్కృతుల కళాత్మకత వాటి గొప్పతనాన్ని తెలియాజేస్తుందన్నారు. దుస్తుల ఎంపికల ద్వారా వ్యక్తులు వారి వ్యక్తిత్వం, సృజనాత్మకత, ప్రత్యేక శైలిని వ్యక్తీకరించడానికి ఫ్యాషన్షో ఉపయోగపడుతుందన్నారు.స్వతంత్ర జాతీయ నాయకుల వేషధారణలో పిపి1, పిపి 2 విభాగం చిన్నారుల ఫ్యాషన్ షో అందరినీ ఆకట్టుకుంది. అంతకు ముందు వైస్ ప్రిన్సిపాల్ నాగేశ్వరి ఫ్యాషన్ షోకు న్యాయ నిర్ణేతగా వ్యవహరించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ ఆశయాల మేరకు జిల్లా అభివృద్ధికి కృషిచేస్తా

జిల్లా నూతన జాయింట్ కలెక్టర్గా బాధ్యతలు చేపట్టిన డా.బి.నవ్య

విశాలాంధ్ర బ్యూరో-కర్నూలు : ప్రభుత్వ ఆశయాల మేరకు జిల్లా అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని నూతన జాయింట్ కలెక్టర్గా బాధ్యతలు చేపట్టిన డా. బి.నవ్య పేర్కొన్నారు.బుధవారం ఉదయం కలెక్టరేట్లోని జాయింట్ కలెక్టర్ ఛాంబర్లో నూతన కర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్గా డా.బి.నవ్య బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు.. అనంతరం పలువురు రెవెన్యూ అధికారులు, జిల్లాఅధికారులు జాయింట్ కలెక్టర్ని కలిశారు.. ఆయా శాఖలు చేపడుతున్న కార్యక్రమాలు, పురోగతి గురించి జేసీ అధికారులను అడిగి తెలుసుకున్నారు..అభివృద్ధి కార్యక్రమాలు సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని జేసీ అధికారులకు సూచించారు.. జిల్లాను అభివృద్ధి పథంలో ముందడుగు వేసేలా కార్యక్రమాలు అమలు చేయాలని జిల్లా అధికారులకు సూచించారు. ప్రజా సమస్యలను తీర్చే విధంగా రెవెన్యూ అధికారులు పని చేయాలని జేసీ ఆదేశించారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషాను జాయింట్ కలెక్టర్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు.

అనంతరం ఆర్డీఓలు, జిల్లా అధికారులు పలువురు నూతన జాయింట్ కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.

నంది నాటక రచయితకు కళాకారుల ఘననివాళి

విశాలాంధ్ర-కర్నూలు: జిల్లా రంగస్థల కళాకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మద్దూరు నగర్లోని తెలుగుతోటలో స్వర్గీయ నంది నాటక రచయిత, పద్య నాటక రచయిత, కీర్తిశేషులు పల్లేటి లక్ష్మీ కులశేఖర్ సంస్మరణ సంతాప సభ, కర్నూలు కళాకారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు అంకయ్య, రంగస్థల కళాకారులు, పాల్గొని పూలమాలలు వేసి ఘన నివాళులు తెలిపారు. తెలుగు పద్య నాటకరంగంలో ఉభయ తెలుగు రాష్ట్రాల్లో దాదాపు 88 నంది అవార్డులు పొందిన పద్య నాటక రచయిత, లక్ష్మి కులశేఖర్ కర్నూలు నగరం నందలి లలిత కళా సమితి వారు ప్రదర్శించిన పలు పద్య నాటకాలకు 38 నంది అవార్డులు కర్నూలు రంగస్థల కళాకారులు అందుకోవడం జరిగిందన్నారు. రాష్ట్రస్థాయిలో ఎందరో రంగస్థల కళాకారులకు ఆయన ఇచ్చిన ప్రోత్సాహంతోనే నందులు అందుకున్న వారున్నారని గుర్తు చేశారు. పౌరాణిక పద్య నాటకాలకు అందవేసిన చేయి పల్లెటి లక్ష్మి కులశేఖర్ది. ప్రత్యేక నైపుణ్యం గల లక్ష్మీ కులశేఖర్ ఆత్మకు శాంతి చేకూరాలని ఘన నివాళి అర్పించారు.

సిబ్బంది జాగ్రత్తగా వ్యవహరించాలి-తహసీల్దార్ విజయశ్రీ

విశాలాంధ్ర- సి.బెళగల్ : రెవెన్యూ సిబ్బంది రెవెన్యూ వ్యవహారాల్లో జాగ్రత్తగా వ్యవహరించాలని తహసీల్దార్ విజయశ్రీ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో విఆర్వోలు,సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ త్వరలో గ్రామాల్లో రెవిన్యూ సదస్సు నిర్వహిస్తున్నందున ప్రతివీఆర్వో జాగ్రత్తగాఉండాలని, రైతులకు సంబంధించి పట్టాదారు పాసు పుస్తకాలు,మ్యూటేషన్, ఆన్లైన్ తదితర విషయాలను క్షుణ్ణంగా పరిశీలించి రైతులకు అవసరమైన సేవలు అందించాలని సూచించారు. ఈ సమావేశంలో డిప్యూటీ తహసిల్దార్ కృష్ణమూర్తి, సర్వేయర్, ఆయా గ్రామాల వీఆర్వోలు మరియు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జేసీబీకి రూ.2 లక్షల అపరాధ రుసుము విధింపు

విశాలాంధ్ర-జిల్లా పరిషత్తు : గతనెల 17న జేసీబీని సీజ్ చేసి కోసిగి పోలీస్ స్టేషన్ తరలించడం జరిగిందని జిల్లా మైనింగ్ డిప్యూటీ డైరెక్టర్ టి రాజశేఖర్ తెలిపారు. సదరు వాహనానికి సంబంధించిన వారు హైకోర్టుకు వెళ్లారు. హైకోర్టు బుధవారం రూ.2 లక్షల పూచీకత్తు తీసుకొని ఫండ్స్ తీసుకుని రిలీజ్ చేయమని బుధవారం రూ.2 లక్షలు చెల్లించడంతో జేసీబీ వాహనాన్ని విడుదల చేసినట్లు టి.రాజశేఖర్ వివరించారు. ఇసుక అక్రమ రవాణా చేసినా, ఇసుక నిలువ ఉంచిన వారికి కఠినమైన చర్యలు తీసుకుంటామని టి రాజశేఖర్ హెచ్చరించారు.

శ్రీనివాసులు హత్య బాధాకరం-సీపీఐ

విశాలాంధ్ర-మద్దికెర :పత్తికొండ మండలం హెూసూరు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ వాకిటి శ్రీనివాసులును దారుణంగా హత్య చేయడాన్ని సీపీఐ తీవ్రంగా ఖండిస్తుందని సీపీఐ మండల కార్యదర్శి కామ్రేడ్ నాగరాజు యాదవ్, మండల కార్మిక సంఘం అధ్యక్షుడు కోదండ రాముడులు ఖండించారు. ప్రజాస్వామ్యంలో హింసకు తావులేదని, పత్తికొండ ప్రాంతంలో ఫ్యాక్షన్ ముఠా రాజకీయాలను ప్రజలు మరిచిపోయి ప్రశాంతంగా జీవిస్తున్నారని, ఇలాంటి సమయంలో శ్రీనివాసులు హత్య సంచలనం గా మారిందని, ఈహత్య వెనుక ఎంతటి వారున్నా, పూర్తిస్థాయిలో నిజాలు బయటికి రావాల్సిన అవసరం ఉందని, హత్యకు పాల్పడిన అంతకులను కఠినంగా శిక్షించాలని అధికారులను కోరారు.

గాయనీ..గాయకులు సువర్ణావకాశం

విశాలాంధ్ర-కర్నూలు: సరిగమప నిర్వహించిన 15 సీజన్లలో ఎంతోమంది గాయనీగాయకులు ప్రేక్షకులకు పరిచయం చేసింది జీ తెలుగు. విజయవంతంగా 15 సీజన్లు పూర్తి చూసుకున్న జీ తెలుగు 'సరిగమప సీజన్ 16-ది నెక్ట్స్ సింగింగ్ యూత్ ఐకాన్'ను ప్రారంభించడానికి సిద్ధమవు తోంది. ఇందులో భాగంగా తెలుగు రాష్ట్రాల్లో విస్తృతంగా ఆడిషన్స్ నిర్వహిస్తోంది. ఈ సువర్ణావకాశాన్ని వినియోగించుకునే అవకాశం అందిస్తోంది.

పట్టాలిచ్చారు... స్థలాలు మరిచారంటూ తహసీల్దార్కు వినతి

విశాలాంధ్ర-కల్లూరు: నిరుపేద లబ్ధిదారులకు సొంతింటి కల నెరవేరుస్తామని గత పాలకులు పట్టాలిచ్చి స్థలాలు చూపడంలో ఘోరంగా విఫలం చెందారనె ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. బుధవారం బాధితులు తహసీల్దార్ రామాంజనేయులును కలిసి వారి సమస్యను విన్నవించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలకులు ప్రజాప్రతినిధులు నిరుపేద పట్టణవాసులకు సొంత స్థలం కల్పించాలని లక్ష్యంతో అర్హులైన లబ్ధిదారుల నుండి ప్రభు త్వానికి 2,100 డిడి చెల్లిస్తే పట్టాలు అందజేస్తామని తెలపడంతో నిరుపేద మహిళలు బ్యాంకులకు వెళ్లి డీడీలు చెల్లించి రసీదులు సంబంధిత అధికారులకు అందజేశారు. అప్పటి రెవెన్యూ అధికారులు ప్రజాప్రతినిధులు పట్టాలను తడకనపల్లి సర్వే నెంబర్ 86 లో పట్టాలు మంజూరు చేశారన్నారు. నేటి వరకు నిరుపేద లబ్ధిదారులకు ప్రభుత్వ స్థలాలు అందరిని ద్రాక్షలా మారాయి. వారం రోజులుగా లబ్ధిదారులు తమకు న్యాయం జరుగుతుందన్న ఆశతో సంబంధిత అధికారులను సంప్రదించి తమకు న్యాయం చేయాలని వేడుకుంటున్నారు. అప్పుడు ఇచ్చిన పట్టాలను ఇప్పుడు స్థలాలు చూపడం కుదరదని వాటి బదులుగానే టిక్కో గృహాలు జగన్నాథ గట్టుపై నిర్మించి ఇవ్వడం జరిగిందని వీఆర్వో తెలపడంతో తమకు ఎలాంటి న్యాయం జరగలేదని కన్నీటి పర్యంతయ్యారు. తహసీల్దార్ రామాంజనేయులు లబ్ధిదారులు కలిసి కట్టిన డీడీల రసీదులు వారికి అందించిన పట్టా జిరాక్సు అందజేసి తమకు స్థలం చూపించాలని వేడుకున్నారు. స్పందించిన ఆయన మాట్లాడుతూ విచారణ చేసి త్వరలో న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో మహిళలు వెళ్లిపోయారు. బాధిత లబ్ధిదారులు హుస్సేన్బి, హసీనాబీ, లక్ష్మమ్మ, హుస్సేన్బి తదితరులు ఉన్నారు.

ADONI MUNICIPALITY
e-procurement Tender Notice
Roc No.6/2024-25-E1 Dated : 13-8-2024
Invites Tender Notice Under BPS 2019 and LRS 2020 Funds
Down Loding Start Date and Time : 14-8-2024 @11 AM
Down Loding End Date and Time : 17-8-2024 @3 PM
For Further details the tenderer may visit e-Procurement platform on www.tender.ape.procurement.gov.im or
Cell No.9849906650
Commissioner
Adoni Municipality

టీడీపీ నాయకుడు దారుణ హత్య..

విశాలాంధ్ర-పత్తికొండ: మండలం హెూసూరులో టీడీపీ నాయకుడు వాకిట శ్రీనివాసులు (45)ను గుర్తు తెలియని దుండగులు దారుణంగా హత్య చేశారు. బుధవారం వేకువజామున వాకిట శ్రీనివాసులు బహిర్భూమికి వెళ్ళగా, గుర్తు తెలియని దుండగులు కళ్ళలో కారం చల్లి, మారణాయుధాలతో హత్య చేశారు. జిల్లా ఎస్పీ బిందు మాధవ్, డీఎస్పీ శ్రీనివాస రెడ్డి, సీఐ జయన్నలతో కలిసి సంఘటన స్థలానికి చేరుకుని, హత్య జరిగిన తీరుపై క్లూస్ టీం ద్వారా దర్యాప్తు ప్రారంభించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు హుటాహుటిన హెూసూర్‌కి వెళ్లి హత్య జరిగిన ప్రదేశంలో శ్రీనివాసులు మృతదేహాన్ని చూసి కంటతడి పెట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి : హెూసూరు గ్రామ టీడీపీ నాయకుడు వాకిట శ్రీనివాసులును దారు ణంగా హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని సీపీఐ మాజీ జిల్లా కార్యదర్శి పి.భీమలింగప్ప, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.నబీ రసూల్‌లు డిమాండ్ చేశారు. శ్రీనివాసులు మృతదేహాన్ని పరామర్శించి హత్యకు గల కారణాలను ఆరా తీశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రశాంతతకు మారుపేరుగా ఉన్న హెూసూర్ గ్రామంలో వాకిట శ్రీనివాసులను దుండగులు హత్య చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. శ్రీనివాసులు ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పిస్తూ సానుభూతి తెలిపారు.

హత్యకు గల కారణాలపై ఆరా : తెలుగుదేశం పార్టీ నాయకుడు వాకిట శ్రీనివాసులు హత్యకు గల కారణాలపై ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు ఆరా తీశారు. ఈ సందర్భంగా విలేకరులతో వారు మాట్లాడుతూ వాకిట శ్రీనివాసులు పార్టీలో చురుకుగా పని చేసే వారని, గత అసెంబ్లీ ఎన్నికలలో పార్టీ గెలుపు కోసం కృషి చేసి గ్రామంలో మంచి మెజార్టీ తీసుకువచ్చారని గుర్తు చేశారు. హత్య చేసిన దుండగులను ఎంతటి వారిపైనైనా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. శ్రీనివాసులు కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మృతదేహాన్ని పరామర్శించిన వారిలో టీడీపీ జిల్లా ఉపాధ్య క్షులు సాంబశివారెడ్డి, తుగ్గలి నాగేంద్ర, పత్తికొండ, తుగ్గలి, మద్దికేర మండలాల టీడీపీ నాయకులు ఉన్నారు.

ప్రతి ఇంటి మీద జాతీయ జెండా ఎగురవేసేలా చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర బ్యూరో-కర్నూలు : జాతీయతా భావన ఉట్టిపడే విధంగా ప్రజల భాగస్వామ్యంతో గ్రామ గ్రామాన జిల్లా అంతటా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. బుధవారం సబ్ కలెక్టర్, ఆర్డీటఎలు, మున్సి పల్ కమీషనర్, జిల్లా అధికారులు, తహశీల్దార్లు, ఎంపీడీవోలతో హర్ ఘర్ తిరంగా, రెవెన్యూ సదస్సుల నిర్వహణపై జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటికే జిల్లాలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ర్యాలీలు, యాత్ర, మార్నింగ్ వాక్స్, మారథాన్లు నిర్వహించడం జరుగుతోందన్నారు. గ్రామ గ్రామాన హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలను నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. ఈ కార్యక్రమాల్లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనేలా అవగాహన కల్పించాలన్నారు. ప్రతి ఇంటి మీద జెండా ఎగురవేసేలా చర్యలు తీసుకోవాలన్నారు..ఆ మేరకు పంచాయతీ సెక్రెటరీ లకు ఆదేశాలు ఇవ్వాలని కలెక్టర్ ఎంపిడిఓ లను ఆదేశించారు.. అదేవిధంగా వాటర్ బాడీస్ వద్ద జెండా ఎగుర వేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఫిషర్ మెన్స్ బోట్లలో ఫ్లాగ్స్ ఉన్న ఫోటోలు తీసుకుని అప్లోడ్ చేయవచ్చన్నారు.. కొత్తగా ఆలోచించి హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలను నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. రెవెన్యూ సదస్సులు శుక్రవారం నుండి ప్రారంభం కావాల్సి ఉండగా సాధారణ బదిలీల కారణంగా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని వాయిదా వేయడం జరిగిందన్నారు.. త్వరలో ప్రభుత్వం తేదీలు ప్రకటిస్తుందని, అప్పటి లోపు సదస్సుల నిర్వహణకు పూర్తిస్థాయిలో సన్నద్ధం కావాలని కలెక్టర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు.. విలేజ్ మ్యాప్స్ తయారీ, గ్రామ వివరాలతో అన్ని రికార్డ్సును సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. సదస్సుకు వెళ్లే ముందే తహశీల్దార్, విఆర్ఓ, విఆర్ఏ గ్రామాల్లో ఉన్న సమస్యలపై అవగాహన ఉంటుంది కాబట్టి చర్చించుకొని, వాటి పరిష్కార మార్గాలతో సదస్సులకు హాజరైతే సదస్సులు విజయవంతం అవుతాయని కలెక్టర్ పేర్కొన్నారు.. అర్జీదారులతో మర్యాద పూర్వకంగా మాట్లాడాలని, తహశీల్దార్లను కలెక్టర్ ఆదేశించారు.

ముగిసిన శిక్షణ తరగతులు

విశాలాంధ్ర-తుగ్గలి: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు మూడు రోజుల పాటు నిర్వహించిన శిక్షణ తరగతులు బుధవారం కు ముగిసాయి. ఈ శిక్షణ తరగతులలో అధికారులు గ్రామ సర్పంచ్‌లకు మరియు పంచాయతీ కార్యదర్శులకు గ్రామాల్లో అన్ని మౌలిక సదుపాయాల వసతుల ఏర్పాటుపై అధికారులు అవగాహన కల్పించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో పర్యావరణ పారిశుద్ధ్యం, మంచినీటి సౌకర్యం, ఇంటి పరిశుభ్రత, ఆహార శుభ్రత,శరీర పరిశుభ్రత,మురికి నీటి నిర్వహణ,చెత్త నిర్వహణ వంటి అంశాలపై అవగాహన కల్పించారు.గ్రామాలలో నిర్వహించే అభివృద్ధి పనులలో గ్రామ సర్పంచ్ మరియు పంచాయతీ కార్యదర్శులు ఉమ్మడిగా ఉండి పనులను నిర్వహించాలి అధికారులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సావిత్రి,ఏవో నాగమ్మ, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ రెడ్డి,ఎంపీపీ ఎర్ర నాగప్ప,గ్రామ సర్పంచులు ప్రభాకర్ రెడ్డి, ఓబులేసు, రవి, కమల్ బాష, సుధాకర్ రెడ్డి, నారాయణ నాయక్, పంచాయతీ కార్యదర్శిలు రామాంజనేయులు, రాజు నాయక్, కార్తీక్ రంగనాథ్,శివ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి కమిటీ చైర్ పర్సన్‌గా ఎంపీ బైరెడ్డి శబరి

విశాలాంధ్ర - నంద్యాల : భారత ప్రభుత్వం గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరిని నంద్యాల జిల్లా స్థాయి అభివృద్ధి, సహకార పర్యవేక్షణ కమిటీ చైర్ పర్సన్‌గా నియమించింది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వ గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆర్థిక సలహాదారు కళ్యాణి మిశ్రా ఆదేశాలు జారీ చేశారు. 18వ లోక్ సభ పర్యవేక్షణలో జిల్లా స్థాయిలో కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జరిగే అభివృద్ధి పనులను పర్యవేక్షణ చేసేందుకు, సహ కారం అందించేందుకు కమిటీ నియమించింది. తనను దిశ కమిటీ జిల్లా పర్యవేక్షణ, సలహా కమిటీకి చైర్ పర్సన్‌గా కేంద్ర ప్రభుత్వం నియమించడం పట్ల నంద్యాల ఎంపీ శబరి హర్షం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్, జిల్లా స్థాయి అధికారుల సహకారంతో నంద్యాల జిల్లాలో కేంద్ర ప్రభుత్వ గ్రామీణ అభివృద్ధి మంత్రిత్వ శాఖ నిధులు సక్రమంగా అమలు అయ్యేలా చర్యలు తీసుకుంటూ, కేంద్రం నుంచి ఎక్కువ నిధులు గ్రామాల అభివృద్ధి తీసుకోచ్చేలా కృషి చేస్తానన్నారు.

బస్సు ఢీకొని.. మోటార్ సైకిలిస్టుకు తీవ్ర గాయాలు

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల: మండలంలోని చింతలాయపల్లి గ్రామ సమీపంలో కోవెలకుంట్ల ఆర్టీసీ డిపోకు చెందిన బస్సు ప్రమాదవశాత్తు బుధవారం మోటార్ సైకిల్‌ను ఢీకొనడంతో మోటార్ సైకిల్ లిస్టు తీవ్రంగా గాయపడ్డాడు. కోరుమానుపల్లి గ్రామానికి చెందిన ప్రదీప్ కుమార్ రెడ్డి మోటార్ సైకిల్‌పై స్వగ్రామానికి వస్తుండగా కోవెలకుంట్ల ఆర్టీసీ బస్సు తాడిపత్రి నుండి కోవెలకుంటకు వెళుతుండగా మార్గ మధ్యలో ప్రమాదం చోటుచేసుకుంది. ప్రదీప్ కుమార్ మోటార్ సైకిల్ పై మట్టి రోడ్డు నుండి ప్రధాన రోడ్డుపైకి వస్తుండగా ఆర్టీసీ బస్సు ఢీకొన్నది. ప్రదీప్ కుమార్‌కు కుడికాలు రెండు చోట్ల ఫ్యాక్చర్ కావడంతో పాటు తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. చికిత్స నిమిత్తం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి కుటుంబ సభ్యులు తరలించారు.

గ్రామ పంచాయతీల అభివృద్ధికి కృషి చేయాలి

విశాలాంధ్ర - రుద్రవరం: మండలంలోని గ్రామ పంచాయతీల అభివృద్ధికి ఆయా గ్రామ సర్పంచులు కృషి చేయాలని ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి అన్నారు. స్థానిక మండల పరిషత్ సమావేశ భవనంలో పంచాయతీల అభివృద్ధిపై సర్పంచులకు కార్యదర్శులకు బుధవారం మూడవరోజు చివరి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి, ఈవోపీఆర్డీ శ్రీనివాసు శర్మ, ట్రైనర్లు పంచాయతీ కార్యదర్శులు పాములేటి షాహినూర్ ఓబులేష్ గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళికలపై సర్పంచులకు పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ శిక్షణ ఇచ్చారు. ఇందులో భాగంగా వీధిలైట్ల నిర్వహణ, పారిశుధ్యం, తాగునీటి నిర్వహణ అభివృద్ధి కొరకు సమకూర్చుకోవాల్సిన వనరులు తదితర అంశాలపై సలహాలు సూచనలు ఇచ్చారు.

రూ.10 వేల ఆర్థిక సాయం

విశాలాంధ్ర - కోయిలకుంట్ల : మండల పరిధిలోని సౌదరదిన్నె గ్రామానికి చెందిన చిన్న మాసూమ్‌కు రోడ్డు ప్రమాదానికి గురై కాలు విరిగింది. కాలుకు ఆపరేషన్ కొరకు టీడీపీ యువ నాయకుడు అలీ హుస్సేన్ రూ.10 వేల చెక్కును వసుధ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం అందజేశారు. అలీ హుస్సేన్ మాట్లాడుతూ పేదవారికి సహాయం చేయడంలో ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఆయన అన్నారు. వసుదా ఫౌండేషన్ భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలను నిర్వహించి ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కైప వెంకట రమణారెడ్డి, టీడీపీ కార్యకర్త మహబూబ్ బాష పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న ఎంపీ బైరెడ్డి శబరి

విశాలాంధ్ర -గడివేముల : మండల పరిధిలోని కరిమద్దేల గ్రామానికి చెందిన సి.గాయత్రి తండ్రి వెంకట సుబ్బారెడ్డి అను బాధితురాలికి ఎముకల్లో గుజ్జు తగ్గి అనారోగ్యంతో భాధపడుతూ ఇటీవల నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కలిసి, బాధితురాలు గాయత్రి తండ్రి సంప్రదించి వైద్య సహాయం చేయాలని కోరారు. స్పందించిన నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రధానమంత్రి సహాయ నిధి క్రింది రూ.3 లక్షలు మంజూరు చేయించి ఎంపీ శబరి మానవత్వం చాటుకున్నారు. తన కూతురు గాయత్రి తమిళనాడు రాష్ట్రం వేలూరు క్రిస్టియన్ మెడికల్ కళాశాల, హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ డబ్బుల్లేక ఆపరేషన్ ఆగిపోయిందని, తన కూతురు వైద్యం కోసం సహాయం చేయాలని ఎంపీ బైరెడ్డి శబరిని కోరగా ఆమె వెంటనే స్పందించి రూ.3 లక్షలు మంజూరు చేయించడం జరిగిందని, ఆపదలో ఉన్న తనకు అండగా నిలిచిన ఎంపీ శబరికి ఆయన ప్రత్యేక ధన్యవాదములు చెప్పారు.

ఘనంగా ఏఐఎస్ఎఫ్ 99వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - ప్యాపిలి : ఏఐఎస్ఎఫ్ 89వ వార్షికోత్సవం సందర్భంగా ప్యాపిలి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు జిల్లా అధ్యక్షులు సూర్య ప్రతాప్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు రనాథ్ యాదవ జండా ఆవిష్కరణ చేసి ఘనంగా 89వ వ్యవస్థాపక వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్రం మా జన్మహక్కు అని భారతజాతి ఎలుగెత్తి నినాదిస్తున్న తరుణంలో పొత్తిళ్ల లోనే పిడికిలి బిగించి 1936 ఆగస్టు 12న ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నో నగరంలో బెనారస్ విశ్వవిద్యాలయంలో ఉరికొయ్యలను ముద్దాడి దేశం కోసం ప్రాణత్యాగం చేసిన భగత్ సింగ్ స్ఫూర్తిగా ఆవిర్భవించిందన్నారు. ఈ దేశానికి నిజమైన వారసులు దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రాణాలు అర్పించారని వారు తెలిపారు. ప్రస్తుతం ఉన్న మోడీ ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానం తీసుకువచ్చి విద్యను ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ, కషాయీకరణ చేయదానికి కుట్ర చేస్తూ దేశానికి స్ఫూర్తి దాయకమైన పూలే, భగత్ సింగ్, అంబేద్కర్, పెరి యర్, నారాయణ గురు వంటి వారి జీవిత చరిత్రలను తొల గిందన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి చంద్రశేఖర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ కవాతు రిహార్సల్స్ పరిశీలన

విశాలాంధ్ర - నంద్యాల : పట్టణంలోని గవర్నమెంట్ కళా శాల మైదానంలో గురువారం స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన పోలీస్ కవాతు రిహార్సల్స్‌ను జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా గవర్న మెంట్ కళాశాల మైదానానికి రాగానే ముందుగా జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం పోలీస్ పెరేడ్ రిహార్సల్స్‌లో భాగంగా జిల్లా ఎస్పీ పెరేడ్ కమాండర్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ మంజునాథ్ నుండి గౌరవ వందనం స్వీకరిం చారు. అనంతరం కవాతు పరిశీలన వాహనంలో జిల్లా ఎస్పీ వెళ్ళి ఆర్మూర్ రిజర్వ్ బలగాలు, సివిల్ పోలీసులు, హెూంగార్డ్స్‌తో పాటు ఎన్‌సీసీ, స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులను పరిశీలించి పోలీస్ కవాతు రిహార్సల్స్‌ను పరిశీలిస్తూ వివిధ విభాగాల నుండి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు విచ్చేయనున్న ప్రముఖులు, స్వాతంత్ర్య సమర యోధుల కుటుంబాలు, ఉన్నతాధికారులు, ప్రజల గ్యాలరీల ఏర్పాట్లు, కల్పించాల్సిన భద్రత మొదలగు సౌకర్యాల గురించి పోలీస్ అధికారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఇతర శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని ఏర్పాట్లు ఘనంగా చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు ఇన్స్పెక్టర్లు నరసింహులు, మంజునాథ్, శ్రీనివాసులు, నాగభూషణం పాల్గొన్నారు.

మరోసారి ఉద్రిక్తంగా మారిన అబ్దుల్లాపురం

- బాత్ రూమ్‌ను ధ్వంసం చేసిన టీడీపీ కార్యకర్తలు

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల: ఎన్నికల ఫలితాలు వెలువడి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి మండలంలో ఉద్రిక్తత పరిస్థితులు చల్లారడం లేదు. మండలంలో ఏదో ఒకచోట సమస్యలు ఏదోరూపంలో తలెత్తుతున్నాయి. మండలంలోని అద్దులాపురం గ్రామంలో మరోసారి ఉద్రిక్తత పరిస్థితులు చోటు చేసుకున్నాయి. బుధవారం కొందరు టీడీపీ కార్యకర్తలు గ్రామంలోని వైసీపీ కార్యకర్త బి.బయపు రెడ్డికి చెందిన బాత్రూంలను ధ్వంసం చేశారు. 15 ఏళ్ల కిందట నిర్మించుకున్న బాత్రూంను పొలాలకు వెళ్లి రస్తాకు అడ్డం ఉన్నదని ధ్వంసం చేశారు. ధ్వంసం చేస్తున్న సమయంలో వైసీపీ కార్యకర్తలు ఎవరు లేకపోవడంతో ఘర్షణ చోటు చేసుకో లేదని, లేదంటే పరస్పరం దాడులు జరిగే అవకాశం ఉండేదని గ్రామస్తులు చర్చించు కుంటున్నారు. చట్టాన్ని చేతిలోకి తీసుకొని ధ్వంసం చేయడంపై విమర్శలు వెలువెత్తు తున్నాయి. ఒకవైపు ఏదైనా సమస్యలు ఉంటే పోలీసుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని ఉన్నతాధికారులు చెబుతున్న క్రింది స్థాయిలో మార్పు రాకపోవడం శోచనీయం. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత అబ్దుల్లాపురంతో పాటు మజారా గ్రామం కోరుమానిపల్లెలో చోటు చేసుకున్న సంఘటనలు రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారిన విషయం ప్రజలందరికీ తెలిసిందే.

హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర - పెద్దకడబూరు : పత్తికొండ నియోజక వర్గంలోని హెూసూరులో టీడీపీ మాజీ సర్పంచ్ భర్త శ్రీనివాసులు హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని రాష్ట్ర ఎస్సీసెల్ నాయకులు ఏసేపు డిమాండ్ చేశారు.బుధవారం పెద్దకడబూరులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత ఎన్నికల్లో టీడీపీ తరవున కీలకంగా పని చేశారనే కక్షతోనే వైసీపీ నేతలు ఈ దారుణానికి ఒడిగట్టారని ఆయన ఆరోపించారు .ప్రజలు తిరస్కరించినా జగన్ అండ్ కో పాత పంథా మార్చుకోవడం లేదని ఆయన మండిపడ్డారు. దాడులు చేసే వారిపై టిడిపి ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని హెచ్చరించారు. టీడీపీ నాయకులు కార్యకర్తలు హత్యల విషయంపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇప్పటికైనా హత్య చేసిన నిందితులపై కఠిన చర్యలు తీసుకొని ఉరితీయాలని ఆయన డిమాండ్ చేశారు.

జిల్లా ఉపాధ్యక్షుడిగా రంగస్వామి

విశాలాంధ్ర-మద్దికెర: నాయి బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా మద్దికెర మండలం పెరవలి గ్రామానికి చెందిన తెలుగుదేశం నాయకుడు రంగస్వామిని మంగళవారం జరిగిన జిల్లా స్థాయి సమావేశంలో ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రంగస్వామి మాట్లాడుతూ నా మీద నమ్మకం ఉంచి ఇంత పెద్ద బాధ్యత అప్పగించినందుకు నాయి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బాల గురుస్వామికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ, సంఘం నియమ నిబంధనలు పాటించి మంచి సలహాలతో ముందుకు వెళ్తానని బుధవారం విలేకరుల సమావేశంలో తెలిపారు.

ముగిసిన శిక్షణా తరగతులు

విశాలాంధ్ర - కల్లూరు: మూడు రోజులుగా ప్రజాప్రతినిధులకు గ్రామీణ ప్రాంత అధికారులకు నిర్వహించిన శిక్షణ తరగతులు ముగిశాయి. బుధవారం కల్లూరు ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీడీవో చంద్రశేఖర్‌రెడ్డి అధ్యక్షతన శిక్షణ తరగతులు ఏర్పాటు చేశారు. పలువురు శిక్షకులు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి అహర్నిశలు కృషిచేసి పాటుపడాలని ప్రధానంగా విద్యుత్ ఆదా చేయడంలో కీలకపాత్ర వహించాలని లేకపోతే గ్రామాల అభివృద్ధి మొత్తం కరెంట్ బిల్లులు కట్టడం లోనే కలిసిపోతాయని సూచించారు. మంచినీటి సరఫరాను ప్రజలకు అవసరమైన మేరకు మాత్రమే అందించి నీటి వృధాను అరికట్టాలన్నారు. గ్రామాల్లో ప్రభుత్వ భూములు ఉన్న పరిసర ప్రాంతాల్లో చెట్ల పెంపకాలు, ఇళ్ల నుండి వచ్చిన తడి పొడి చెత్తను వేరు చేసి ఎరువులుగా మార్చి వాటి నుండి వచ్చిన ఆదాయాలను గ్రామాల అభివృద్ధికి సకాలంలో వాడుకోవాలన్నారు. ప్రజా ప్రతినిధులు అధికారులు ప్రజలతో మమేకమై గ్రామాల అభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్‌డి కిషోర్, పంచాయతీ సెక్రటరీలు నాగేశ్వరావు, లచ్చప్ప, కుమార్, బిందు భార్గవి, భార్గవి, మాధవి, వేణుగోపాల్, సర్పంచులు రామిరెడ్డి, లక్ష్మన్న, సుంకులమ్మ పాల్గొన్నారు.

నేడే ఉచిత ఆరోగ్య శిబిరం

విశాలాంధ్ర-హెూళగుంద : మండల కేంద్రమైన హెూళగుందాలో జమైతే అహలె హదీస్ పెద్దలు మరియు యువకుల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం జరుగుతుందని బుధవారం ఆహేల హదీస్ యువకులు తెలిపారు ప్రతి ఏడాది ఆగస్టు 15న జరిపే ఉచిత వైద్య శిబిరాన్ని ఈ సంవత్సరం కూడా నిర్వహిస్తున్నామని అన్నారు ఉచిత వైద్య శిబిరంలో మేడిప్లస్ వైద్యులు, శ్రీ చక్ర నేత్రాలయం వైద్యులు హాజరవుతారని అన్నారు వైద్య శిబిరంలో గుండె వ్యాధి సంబంధించిన వైద్య చికిత్సతో పాటు ఈసీజీ, స్కానింగ్, రక్తదానం, జనరల్ చెకప్ చేసి ఉచిత మందులను పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు వైద్య శిబిరం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు జరుగుతుందని తేరుబజార్లో వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని అన్నారు కంటి వైద్య చికిత్స నిర్వహించిన వారికి అవసరమైతే ఆరోగ్యశ్రీ ద్వారా ఆపరేషన్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు వైద్య శిబిరానికి ప్రజలు ఆధార్ కార్డు వెంట తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు వైద్య శిబిరాన్ని విజయవంతం చేయడానికి ప్రజలు, అధికారులు, ప్రజా ప్రతినిధులు సహకరించాలని కోరారు యువకులు, స్వచ్ఛంద సేవా సంస్థల వారు, విద్యార్థి విద్యార్థినీలు స్వచ్ఛందంగా రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని విజ్ఞప్తి చేశారు

ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రిల ఫోటోలు ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర-గోనెగండ్ల: ప్రజలు అభివృద్ధిని ఆకాంక్షించే సమర్ధవంతమైన నాయకత్వాన్ని కోరుకొని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించారని టీడీపీ నాయకులు షేక్షావలి తెలిపారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో వారు మాట్లా డుతూ మండల ప్రజలకు టీడీపీ మండల నాయకత్వం అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి పోటోలను ఏర్పాటు చేయాలనే ప్రభుత్వం నుంచి స్పష్టమైన సంకేతాలు ఉన్నప్పటికీ చాలా కార్యాలయాల్లో ఫోటోలు లేవన్నారు. ఇప్పటికైనా ఆయా శాఖలకు చెందిన మండల అధికారులు చొరవ తీసుకొని తక్షణమే అన్ని గ్రామస్థాయి ప్రభుత్వ కార్యాలయాల నుంచి మండల కేంద్రంలో ఉన్న కార్యాలయాల వరకు ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి ఫోటోలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని విద్యాశాఖ అధికారులకు ప్రభుత్వం నుంచి విద్యాశాఖ మంత్రి నుంచి డొక్కా సీతమ్మ మధ్యాహ్న బోజనంగా పేరు మార్చాలని ఆదేశాలు వచ్చినా ఇప్పటికి పాఠశాలలో పేరు మార్పు చేయకపోవడం పాత పట్టికనే అనుసరించడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు గానీగ బాష, ఖాశీం సాహెబ్, మొగ్రి ఖాజా పాల్గొన్నారు.

విధులకు డుమ్మా కొట్టిన ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేయాలి

విశాలాంధ్ర - పెద్దకడబూరు : విధులకు డుమ్మా కొట్టిన ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేయాలంటూ బుధవారం రాయలసీమ అభ్యుదయ విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో డిప్యూటీ తహసీల్దార్ మహేష్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందం ర్భంగా విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి ఖాజా మాట్లాడుతూ మండల పరిధిలోని బసలదొడ్డి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యా యుడు విధులకు డుమ్మా కొట్టి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. జిల్లా కేంద్రానికి, మండల కేంద్రానికి దూరంగా ఉన్న మారుమూల గ్రామాలలో ఉపాధ్యాయులు విధు లకు సరిగా హాజరు కావడం లేదని ఆరోపించారు. వీరిపై విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణ సరిగా లేకపోవడంతోనే ఈ పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల సొమ్మును జీతాలుగా తీసుకొని విద్యార్థులకు చదువు చెప్పకుండా వారి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న ఉపాధ్యాయులపై కఠిన చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నబిసాబ్, వీరాంజి తదితరులు పాల్గొన్నారు.